## క్లుప్తంగా

### సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**నెక్కొండ :** మండలంలోని సూరిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ సింగారపు గీత శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మాదాటి శారద, పీఏసీఎస్ చైర్మన్ ఘంటా దామోదర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మారెపల్లి కొమ్మాలు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### గన్నారంలో పశువైద్య శిబిరం

**రాయపర్తి :** మండలంలోని గన్నారం గ్రామంలో పశు సంవర్ధకశాఖ, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పశువైద్య శిబిరం నిర్వహించినట్లు డాక్టర్ శ్రుతి తెలిపారు. ఈ సందర్భంగా పశువులకు గాలికుంటు నివారణటీకాలు, ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స నిర్వహించినట్లు తెలిపారు. ఈ పశువైద్యశిబిరంను సర్పంచ్ కుక్కల భాస్కర్ ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మన్ చెల్లోజు రమేష్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ ఎం.అనిల్, సిబ్బంది రాము, గణేష్, సుమన్, గోపాలమిత్రలు బి.రమేష్, చెవ్వ రమేష్ పాల్గొన్నారు.

### పర్మనెంట్ చేయాలి

**చెన్నారావుపేట :** సమగ్ర శిక్షా ఉద్యోగులను వెంటనే పర్మనెంట్ చేయాలని డీటీఎఫ్ మండల అధ్యక్షుడు ఆంగోత్ భద్రయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమగ్ర శిక్ష ఉద్యోగులుగా విద్యాశాఖలో పనిచేస్తున్న సీఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్, ఆఫీస్ సబార్డినేట్, డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా చాలా రోజులుగా పనిచేస్తున్నారని తెలిపారు. ఉన్నత చదువులు చదివి చాలీచాలని వేతనాలతో పనిచేస్తు విద్యాశాఖలో అనుసంధానకర్తలుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి వీరి సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. సమగ్ర ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు డీటీఎఫ్ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు.

### టికెట్ కోసం దరఖాస్తు

**గీసుకొండ :** గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు గట్టికొప్పుల రాంబాబు ఆ పార్టీ నుంచి పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి శుక్రవారం దరఖాస్తు చేసుకున్నారు. రజక సామాజిక వర్గం నుంచి తనకు టికెట్ ఇవ్వాలని కోరారు.

### నియామకం



మురళి


**వర్ధన్నపేట :** మాదిగ జర్నలిస్ట్ ఫోరం (ఎంజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శిగా వర్ధన్నపేట పట్టణానికి చెందిన పసునూరి మురళిని నియమిస్తూ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జోగు కుమార్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా పసునూరి మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత జర్నలిస్టులకు ఆదరణ కరువైందన్నారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జోగు కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

### పరామర్శ



**ఖానాపురం :** మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన సోమసుందరం కుమారుడు గణేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని 1991–92 పదో తరగతి స్నేహితులు శుక్రవారం పరామర్శించారు. మృతుని చిత్రపటం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. స్నేహితుడికి రూ.10 వేల ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారు. స్నేహితులు నద్దునూరి కోటయ్య, యశ్వంత్, ఐలయ్య, సయ్యద్, వెంకటనారాయయణ, రవీందర్ రావు, తదితరులు ఉన్నారు.

### 'చల్లా' జన్మదిన వేడుకలు



**గీసుకొండ /సంగెం :** గీసుకొండ మండలంలోని ఊకల్‌హవేలి గ్రామంల సర్పంచ్ మొగసాని నాగదేవత, ఆమె భర్త సంపత్ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే అమెరికాలో చల్లా అభిమానులు, సంగెం మండలంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలోజన్మదిన వేడుకలు నిర్వహించారు.

### విజయవంతం చేయాలి

**నర్సంపేట :** హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 16వ తేదీన తలపెట్టిన బొజ్జ తారకం వర్ధంతి సభను విజయవంతం చేయాలని ఆర్‌పీఐ రాష్ట్ర కార్యదర్శి జన్ను సాంబయ్య శుక్రవారం ప్రకటనలో కోరారు.

# ఉనికి కోసం కాంగ్రెస్ పాకులాట

**జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్**



దుగ్గొండి: సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్

**దుగ్గొండి :** నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుల ఉనికి ప్రశ్నార్థకం కావడంతో ఉనికిని కాపాడుకోవడానికి వారు పంట పరిహారాన్ని అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వడగండ్ల వానకు దెబ్బతిన్న రైతులకు పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీ 25 శాతం అయినా కాకముందే పరిహారం అందలేదని కాంగ్రెస్ నాయకులు ఆందోళనకు దిగడం సిగ్గుచేటన్నారు. ఎంత మంది రైతులకు చెక్కులు రాలేదో చెబితే వారందరికి చెక్కులు అందించే బాధ్యత తాము తీసుకుంటానన్నారు. అబద్ధాలతో రైతులను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ నాయకుల నైజాన్ని అన్నదాతలు గమనిస్తున్నారన్నారు. రెండో జాబితో మరో 2,907 మంది రైతులకు పరిహారం మంజూరైందని ఆ చెక్కులు పూర్తి స్థాయిలో రాకముందే రగడ చేయడం వల్ల రైతులకు చెక్కులు అందించడంలో అలస్యం అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజేశ్వర్‌రావు, రైతు బంధు అధ్యక్షుడు తోకల నర్సింహారెడ్డి, వంగేటి అశోక్‌కుమార్, కంచరకుంట్ల శ్రీనివాసరెడ్డి, మేర్గు రాంబాబు, రాజు, పిండి కుమారస్వామి, ఊరటి మహిపాల్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**చిత్తశుద్ధి ఉంటే చెక్కులు తిరిగి ఇవ్వండి**

**ఖానాపురం :** వ్యవసాయ అధికారులను భయభ్రాంతులకు, బెదిరించి పరిహారం నమోదు చేయించుకోని లక్షల రూపాయలు పొందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం ఇచ్చిన చెక్కులను తిరిగి ఇవ్వాలని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలోని సొసైటీ ఆవరణలో విలేకరుల సమావేశాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు లక్షల రూపాయలు వచ్చాయని, ధర్నాలు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు మొక్కజొన్న సాగు చేయకున్నా రూ.90 వేల పరిహారం పొందాడని వివరించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారితో పాటు రైతులకు అన్యాయం జరిగిందని, వారిందరికి క్షమాపణలు కోరుతున్నట్లు తెలిపారు. ఆదర్శ రైతుల పేరుతో లక్షల రూపాయలు దోచుకోలేదా అని ప్రశ్నించారు. మీరు రాయించుకునే క్రమంలో మిగతా వారికి రాయించకుండా ఎందుకు వదిలేశారని ప్రశ్నించారు. మీరు ఎంత చెక్కులు రాయించుకున్నారో, గతంలో మీరు రైతులకు ఎంత మేర న్యాయం చేశారో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఆర్‌బీఎస్ కన్వీనర్ వెంకట్‌రెడ్డి, నాయకులు నాగార్జున్‌రెడ్డి, భూస అశోక్, ఆబోతు అశోక్, బాలు, సదర్‌లాల్, మౌశాన, ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ బూటకపు ప్రచారాలు ఆపాలి**



నల్లబెల్లి: సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు



ఖానాపురం: మాట్లాడుతున్న ఎంపీపీ, తదితరులు

**నల్లబెల్లి :** పంట నష్ట పరిహారంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు బూటకపు ప్రచారాలు ఆపకుంటే ప్రజల సమక్షంలోనే బుద్ధి చెబుతామని బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్‌గౌడ్ హెచ్చరించారు. ఈ మేరకు మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌గౌడ్ మాట్లాడుతూ గతంలో పలుమార్లు పంట నష్టం జరిగినా పరిహారం అందించడంలో ఏనాడు పట్టించుకోలేని కాంగ్రెస్ నాయకులు నేడు పార్టీలకతీతంగా పంట నష్టపరిహారం అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు చేయడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. అంతే కాకుండా వేదికలపై ఉన్న కాంగ్రెస్ ప్రతి నాయకుడికి పంట నష్టపరిహారం మంజూరైందన్న విషయాన్ని విస్మరించి ప్రజలు, ఈ సమావేశంలో ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, మాజీ ఎంపీపీ బానోత్ సారంగపాణి, సర్పంచ్‌లు ఎస్.రాజారాం, మామిండ్ల మోహన్‌రెడ్డి, నూనావత్ వెంకన్ననాయక్, నాయకులు గందె శ్రీనివాస్‌గుప్త, జన్ను జయరావ్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు మాలోత్ ప్రతాప్‌సింగ్, ఇంగ్లీ శివాజీ, చేరాలు, ఇట్టి కృష్ణారెడ్డి, నన్నెసాహెబ్, సుభాస్,సారయ్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

**నర్సంపేట :** నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ పథకం వరంలా మారిందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు రూ.3.80 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, క్లస్టర్ బాధ్యులు, ఉపసర్పంచ్ పాల్గొన్నారు.

**పార్టీ బలోపేతానికి కృషి చేయాలి**

బీఆర్ఎస్ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సూచించారు. నల్లబెల్లి మండలం రామతీర్థం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాదిల శోభన్, సొసైటీ మాజీ డైరెక్టర్ కామెర విమల, సీనియర్ నాయకుడు పాదిల అశోక్‌తో పాటు మరో 15 కుటుంబాలు, నర్సంపేట మండలం ఆకులతండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**చెక్కుల పంపిణీ**

**రాయపర్తి :** మండలంలోని మైలారం గ్రామంలో లబ్ధిదారులకు శుక్రవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు పంపిణీ చేసినట్లు జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ తెలిపారు.

## బీసీలకు సీట్లు ప్రకటించాలి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

**నర్సంపేట :** రానున్న ఎన్నికల్లో రాజకీయ పార్టీలు బీసీలకు జనాభా ప్రాతిపదికన 60 నుంచి 70 సీట్లు ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు, నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌చార్జ డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలో గౌడ సంఘం కార్యాలయంలో శుక్రవారం ఈనెల 10వ తేదీన హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో జరిగే బీసీల సింహగర్జన సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీల సింహ గర్జన సభకు నియోజకవర్గం నుంచి బీసీలు ఇంటికో మనిషి, ఊరికో బండి చొప్పున హైదరాబాద్‌కు దండు కట్టాలన్నారు. కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు గిరగాని సాంబయ్యగౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్, నర్సంపేట గౌడ సంఘం డివిజన్ అధ్యక్షుడు తాళ్లపెల్లి చంద్రమౌళిగౌడ్, బీసీ సంఘం పట్టణ కన్వీనర్ మద్రి క్రాంతికుమార్, ఉపాధ్యక్షుడు బొమ్మగాని కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

**సింహగర్జన సభను జయప్రదం చేయాలి**

**పర్వతగిరి :** హైదరాబాద్ సరూర్‌నగర్ గ్రౌండ్‌లో ఈనెల 10వ తేదీన జరిగే బీసీల సింహ గర్జన సభను జయప్రదం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పట్టాపురం ఏకాంతంగౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని రోళ్లకల్ గ్రామంలో శుక్రవారం బీసీల సింహ గర్జన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

# రీ సర్వే చేసి రైతులను ఆదుకోవాలి



చెన్నారావుపేటలో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**చెన్నారావుపేట :** పంట నష్టపోయిన రైతుల వివరాలను రీ సర్వే చేసి ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు మండల కేంద్రంలో శుక్రవారం పంట నష్టపరిహారంలో జరిగిన అవకతవకలపై పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. గంటపాటు ధర్నా నిర్వహించడంతో రాకపోకలు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యాసంగి పంటలో కురిసిన అకాల వర్షంతో పాటు అధికారులు నిర్లక్ష్యంతో రైతులు నష్టపోయారని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు లబ్ధి చేకూరే విధంగా స్థానిక ఎమ్మెల్యే ఒత్తిడి మేరకు గుంట భూమి లేకున్న వేల రూపాయల నష్టపరిహారం చెక్కులు అందించారని అన్నారు.దీంతో నిజమైన లబ్ధిదారులకు పరిహారం అందలేదన్నారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే నష్టపోయిన రైతులకు పార్టీలకతీతంగా పరిహారం అందించాలన్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకులకు సహకరించిన ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలన్నారు. రైతులతో చెలగాటం ఆడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి రైతులు బుద్ధి చెప్పాలన్నారు. నాయకులు మొగిలి వెంకట్‌రెడ్డి, మంద యాకయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు, సర్పంచ్‌లు సిద్ధన రమేష్, తొప్పెట రమేష్, రమేష్, యువజన కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

### మాదిగలకే టికెట్ కేటాయించాలి

**వర్ధన్నపేట :** వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాదిగ కులస్తులకే టికెట్ కేటాయించే విధంగా అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ శుక్రవారం దళిత సంఘాల ప్రతినిధులు డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణకు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈరెల్లి శ్రీనివాస్, ఆర్ఎస్‌పీ జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్, నాయకులు మరుపట్ల అంజయ్య, కిష్టయ్య ఉన్నారు.

### మత్స్యకారుల బలోపేతానికి కృషి

**పర్వతగిరి :** మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం చేయడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని సర్పంచ్ చింతపట్ల మాలతిసోమేశ్వర్ రావు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని పోలుకమ్మ, కొచ్చెరువు, బరోనికుంట, అవ్వగారి చెరువులలో శుక్రవారం 1,30,500 చేప పిల్లలను వదిలారు.

### పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ

**సంగెం :** మండలంలోని షాపూర్ గ్రామంలో పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా ప్రారంభమైంది. శుక్రవారం గణపతిపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, అమ్మవారి విగ్రహాల ఊరేగింపు, యాగశాల ప్రవేశం తదితర పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు.

# ప్రమాదాల నివారణకు చర్యలు



గుంతలు పూడ్చుతున్న సిబ్బంది

**వర్ధన్నపేట :** ఇటీవల వర్ధన్నపేట పరిధిలో తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటుడడంతో పోలీసులు నివారణ చర్యలు చేపట్టారు. శుక్రవారం వర్ధన్నపేటలోని వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చారు. దీంతో గుంతల్లో పడి తరచూ ప్రమాదాలు జరుగుతున్న క్రమం తగ్గే అవకాశం ఉందని వాహనదారులు అభిప్రాయ పడుతున్నారు. ఏసీపీ సురేష్, సీఐ శ్రీనివాస్, ఎస్సై ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



చెన్నారావుపేట: సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**చెన్నారావుపేట :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న చెన్నారావుపేట హైస్కూల్ సోషల్ ఉపాధ్యాయుడు పోలెపల్లి రవిని కాంప్లెక్స్ హెచ్ఎం రజిని, పీఎస్ హెచ్ఎం మల్లయ్య శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విధుల పట్ల బాధ్యతతో విద్యా బోధన చేసినప్పుడు ఉత్తమ గుర్తింపు వస్తుందన్నారు. ఉపాధ్యాయులు కిషోర్, శ్రీనివాస్‌రెడ్డి, అనుపమ, నిర్మలాదేవి, ఇంద్రసేనారెడ్డి, సూరయ్య, భద్రయ్య, అనిల్‌కుమార్, విజయలక్ష్మి, రంజిత్, స్వర్ణలత ఉన్నారు.

**మార్గనిర్దేశకులు ఉపాధ్యాయులు**

**రాయపర్తి :** మండల పరిషత్ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కందికట్ల శ్రీనివాస్, రుద్రోజు వీరకుమార్, బైరెడ్డి రజినీకాంత్, చిట్టిమల్ల శ్రీధర్, పెదగాని సురేందర్, అర్రం హన్మంతరావు, మమత, పర్వత సుల్తాన్, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలు అనిత, కస్తూర్బా గాంధీ పాఠశాల ఉపాధ్యాయురాలు ప్రమీలను శుక్రవారం ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి శాలువాతో సత్కరించారు. ఎంపీడీఓ గుగులోత్ కిషన్, ఎంఈఓ నోముల రంగయ్య, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఒంటి కాలిపై నిల్చొని నిరసన



ఒంటి కాలిపై నిల్చొని నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

**గీసుకొండ :** నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్ఎం) కింద కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ద్వారా పని చేస్తున్న పలు కేడర్ల ఉద్యోగులు తమ సర్వీసులను రెగ్యులర్ చేయాలని తలపెట్టిన సమ్మె శుక్రవారం 9వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా వరంగల్ డీఎంహెచ్ఓ కార్యాలయం ఎదట ఉద్యోగులు ఒంటి కాలిపై నిల్చొని ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలంటూ నిరసన తెలిపారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకటరాములు, ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామారాజేశ్ ఖన్నా, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## క్రైం కార్నర్

### పురుగులమందు తాగి వ్యక్తి ఆత్మహత్య



సాంబయ్య (ఫైల్)

**రాయపర్తి :** మండల కేంద్రానికి చెందిన నాగుల సాంబయ్య(55) వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. కొన్నిరోజులుగా మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం పొలం వద్దకు వెళ్లి మద్యం మత్తులోనే పురుగుల మందు తాగాడు. చికిత్స నిమిత్తం వర్ధన్నపేట ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. మృతుడి కుమారుడు కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు. మృతుడికి భార్య పద్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు.

### చెరువులో పడి వ్యక్తి మృతి

**దుగ్గొండి :** ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని లక్ష్మీపురంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పాండవుల రమేశ్ (36) రెండు రోజుల క్రితం సాయంత్రం బయటికి వెళ్లాడు. కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికినా కనిపించలేదు. శుక్రవారం ఉదయం పెద్దమ్మ చెరువులో మృతదేహం కనిపించింది. దీంతో ఇరుగు పొరుగు వారు రమేశ్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు.

### చికిత్స పొందుతున్న యాచకుడి..

**నెక్కొండ :** చికిత్స పొందుతున్న యాచకుడు మృతి చెందాడని ఎస్సై జానీపాషా శుక్రవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. గత నెల 26న ఉదయం నెక్కొండ రైల్వే స్టేషన్ సమీపంలోని ఆటో స్టాండ్ వద్ద గుర్తు తెలియని యాచకుడు స్పృహ కోల్పోయి పడి ఉన్నాడు. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ ఈ నెల 5న మృతి చెందాడని ఎస్సై తెలిపారు. నెక్కొండ ఈఓ సదానందం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు ఎస్సై 87126 85236, పోలీస్‌స్టేషన్ 87126 85026 నంబర్లలో సమాచారం అందించాలన్నారు.

### మెట్లపైనుంచి జారిపడి వృద్ధుడు..

**వర్ధన్నపేట :** వర్ధన్నపేట పరిధిలోని డీసీ తండా శివారు భవానికుంట తండాకు చెందిన ఆంగోత్ పంతులు(72) శుక్రవారం ఉదయం తమ ఇంటి డాబా పైకి వెళ్లడానికి మెట్లు ఎక్కుతుండగా మెట్లపై పాకురు బాగా పేరుకు పోయి ఉండడంతో ప్రమాదవశాత్తు మెట్ల నుంచి జారి పంతులు కింద పడడంతో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

### రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలైన సంఘటన గురువారం అర్ధరాత్రి డీసీ తండా సమీపంలో చోటుచేసుకుంది. మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన తీగల రాజు, శిరీష తమ పిల్లలతో కలిసి బైక్‌పై రాయపర్తి మండలం మహబూబ్‌నగర్‌కు వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తున్నారు. తొర్రూరు వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను డీసీ తండా వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై ఢీకొంది.

### విధులకు ఆటంకం కలిగించారని ఫిర్యాదు

**చెన్నారావుపేట/ఖానాపురం :** విధులకు ఆటంకం కలిగించిన పలువురిపై చెన్నారావుపేట ఏఈఓ స్మిత, ఖానాపురంలో ఏఈఓ సంధ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు శుక్రవారం పంటనష్టపరిహారం చెక్కుల విషయంలో వ్యవసాయ కార్యాలయంలో పలువురు వ్యక్తులు దాడికి యత్నిస్తు, దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం కలిగించారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఏఈఓలు ఫిర్యాదు మేరకు విచారణ చేసి కేసు నమోదు చేస్తామని ఎస్సైలు తెలిపారు.

# ధరలు నియంత్రించడంలో విఫలం



వర్ధన్నపేట: ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు



చెన్నారావుపేట: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



నెక్కొండ: వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**వర్ధన్నపేట :** నిత్యావసరాల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్ అన్నారు. శుక్రవారం సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో వర్ధన్నపేట అంబేడ్కర్ సెంటర్ వద్ద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. అన్ని రకాల సరుకుల ధరలు విపరీతంగా పెరగడం వల్ల పేదలు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆరెల్లి రవి, నాయకులు మునిగాల వేణు, కొండేటి రామకృష్ణ, పొన్నాల వీరయ్య, ఎండీ అహ్మద్, కందిక పుష్ప, భూక్యా లక్ష్మి, ఎలమకంటి సుజాత, భూక్యా అంజమ్మ, బానోతు యాకూబ్, బండారి రాజు తదితరులు పాల్గొన్నారు.

**నిత్యావసరాల ధరలు తగ్గించాలి**

**నెక్కొండ :** నిత్యావసరాల ధరలు తగ్గించాలని సీపీఐ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టిన అనంతరం స్థానిక తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కనుకుల సరిత, సింగం వెంకటలక్ష్మి, దబ్బెట వీరయ్య, ముత్యాల శ్రీలత, సుగుణ, రాజమ్మ, శ్రీను, ఐలయ్య, అఫ్జల్, కమలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**గీసుకొండ :** మండలంలోని కొనాయమాకుల వద్ద వరంగల్–నర్సంపేట రహదారిపై నిత్యావసర సరుకుల ధరలు ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ధర్నా నిర్వహించారు. సభ్యులు తోట చంద్రకళ, వీరగోని శంకరయ్య, రత్నాకర్‌రెడ్డి, శనిగరపు దేవరాజు, మహేశ్, పద్మ , రోజా, మమత, శోభ, ఎండీ పాష, సారయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

**చెన్నారావుపేట :** నిత్యావసరాల ధరలు తగ్గించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి నమిండ్ల స్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెరిగిన నిత్యావసర ధరలను నియంత్రించడంలో విఫలమయ్యాయన్నారు. మండల కమిటీ సభ్యులు మొగులోజు శారద, పరికి మధుకర్, పోగుల అశోక్, కుక్కల సతీష్, లెవిల్, కౌసల్య, భద్ర, ఉషారాణి, అలివేలు, యాకయ్య ఉన్నారు.

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలి**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించాలని ఏఐటీయూసీ జిల్లా నాయకుడు మునిశ్వర్, సీపీఐ మండల కారదర్శి పత్తి అనంతరెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో పెరిగిన ధరలకు నిరసనగా సీపీఐ ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ నెల 17న హైదరాబాద్‌లోని నిజాం కళాశాలలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభ జరుగుతుందని, ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి నర్సింహ, సారయ్య, సమ్మయ్య ఉన్నారు.

## కుమ్మరులను విస్మరిస్తే గుణపాఠం చెబుతాం

- సంఘం జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి

**గీసుకొండ :** కుమ్మరులను రాజకీయ పార్టీలు విస్మరిస్తే రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని సంఘం జిల్లా అధ్యక్షుడు రుద్రారపు కుమారస్వామి హెచ్చరించారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కుమ్మరి సంఘం పరకాల నియోజకవర్గ ఆత్మగౌరవ సభలో ఆయన మాట్లాడారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు(కేఎంటీపీ)లో కుమ్మరులకు రెండు ఎకరాల భూమి కేటాయించి ఆధునిక యంత్రాలతో యూనిట్‌ను ఏర్పాటు చేయాలని, ప్రతి మండలంలో కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని, బీసీ రుణాలు, నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర, జిల్లా నాయకులు రామ్మూర్తి ప్రజాపతి, అశోక్ ప్రజాపతి, జిల్లా కోశాధికారి రుద్రారపు శ్రీనివాస్, అధికార ప్రతినిధి ఆవునూరి కుమారస్వామి, మండల అధ్యక్షుడు కందికొండ రాజు, ఆకారం సమ్మయ్య, బెజ్జంకి కొమ్మాలు, మొగిలి, కుమారస్వామి, శ్రావణ్ పాల్గొన్నారు. వారికి బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు భరత్ సంఘీభావం తెలిపారు.